హే! ఆషాఢస్య ప్రథమ దివస!!

భారతి ముక్తేవి

'ఇదిగో' ఇంట్లో అడుగుపెట్టగానే అందించింది ఉత్తరాన్ని తల్లి.

'నా ముఖం, ఒఠిఛాదస్తం' ఉత్తరం బల్లమీద పడేసి వో నవ్వు నవ్వాడు రామం.

'ఈవిడేది' అన్నాడు ఇల్లంతా కలయ చూస్తూ.

'ఇప్పుడే వస్తుందిలే— పేరంటాని కెళ్ళింది' తల్లి సమాధానం.

మళ్ళా వోమాటు ఉత్తరాన్ని చదివాడు రామం.

'ఎవరిదగ్గరనుంచి' రామం ముఖం చూస్తూ అడిగింది తల్లి.

'మామగారు — ఆషాఢమాసం వస్తోందిట, వాళ్ళ అమ్మాయిని పంపించాలిట.'

'అవును మరి తొలి ఆషాఢంలో ఆడపిల్ల పుట్టింట్లోనే ఉండాలి మరి.'

'నాన్సెన్స్' సాక్సు బల్లకిందకు విసిరి కొడుతూ అన్నాడు రామం.

'బావుంది— లోకానికంతా వున్నదే — తొలి ఆషాఢంలో ఆ అమ్మాయి అత్తారింట్లో ఉండకూడదు. నువ్వు కూడా అత్తారింటికి వెళ్ళకూడదు.' రామం ముఖం చూస్తూ నవ్వింది తల్లి. అమ్మ అలా నవ్వినపుడు రామానికి బలే కోప మొస్తుంది ఎందుకో?

'అయినా అత్తాకోడలు వో ఇంటో

ఉంటే ఏమవుతుందిట'— గొంతు కాస్త రెట్టించాడు రామం.

తల్లి పకపకా నవ్వింది. గదిలోంచి వస్తూ తండ్రి కూడా నవ్వాడు.

'అది కాదురా అత్తాకోడళ్ళు ఓ గడప దాటకూడదంతే' అన్నాడు తండ్రి.

'గడపదాటితే ఏమవుతుందో చూద్దాం మనం' రామం తండ్రికేసి చూసాడు.

'అదేం కుదరదులే.'

'అలాటప్పుడు ఆ ఆషాఢం ఏదో అయ్యాకే పెళ్ళిళ్ళు చెయ్యొచ్చుగా— వైశాఖంలో పెళ్ళిచేయటం దేనికి' — ఈమాటు అమ్మా నాన్నతోపాటు రామం కూడా నవ్వేశాడు.

పట్టుచీర ఫెళఫెళ మంటుంటే గుమ్మంలో అడుగుపెట్టింది ఇందిర.

'ఇదిగో మీ నాన్న ఉత్తరం.'

ఉత్తరం చదువుతున్నంతసేపు ఇందిర ముఖంలోకి చూచాడు రామం. సంతోషం ముఖంలో దాచుకోలేకపోతోంది. ఒక్కసారి గుమ్మంలోకి చూసాడు రామం. అమ్మ నాన్న లోపల కెప్పుడో వెళ్ళిపోయారు.

'ఊ — ఏమంటావ్' అన్నాడు కాస్త నెమ్మదిగా రామం.

'హాయిగా వెడతాను.'

'వెళ్ళిపోతావా' ఆవిడ అభిప్రాయాన్ని తెలుసుకోవాలని మళ్ళా అడిగాడు.

'వెళ్ళద్దు మరి—రెండు నెలలయింది మా వాళ్ళని చూసి — మా బుజ్జిగాడు ఎలా

హా! ఆషాఢస్యా...

వున్నాడో ఏమో —' ఇందిర క్షణంసేపు పుట్టింటి ఆలోచనల్లో తేలిపోయింది.

'సరే వెళ్ళు— అక్కడేవుండు— మళ్ళా రాకు' ఇందిర చేతిలో ఉత్తరం లాక్కుని విసిరికొట్టాడు రామం.

ఇందిర విస్తుపోయింది.

'మీరూ నేనూ కలిసే వెళదాం— కొన్ని రోజులుండి వచ్చేయొచ్చు మీరు — అయినా దిక్కుమాలిన ఆఫీసు రోజూ ఉండేదేగా—'

'నీ సలహా అడగలేదు నేను' —

పెళ్ళయి రెండు నెలలన్నా కాకుండా అప్పుడే రావాలా ఆషాఢ మాసం కొంప మునిగిపోతున్నట్లు! ఇంతకు ముందు ఎన్ని ఆషాఢాలు వచ్చి వెళ్ళలేదు కనక. ఎప్పుడు వచ్చేవో, ఎప్పుడు పోయేవో, — అయినా ఒక రోజా రెండు రోజులా — నెల్లాళ్ళు, అంటే ముప్ఫై రోజులు, ముప్ఫయి రాత్రులు, ముప్ఫయి పగళ్ళు —ఇంపాసిబుల్, ఇంపాసిబుల్.

వేలు చుర్రుమని కాలగానే సిగరెట్టు ముక్క యాష్ట్రేలో పడేశాడు రామం.

ఈ మామగారొకరు, పెద్ద సాంప్రదాయాలతో కొట్టుకు పోతున్నట్టు—రామానికి దూరంగావున్న మామగారిమీద చాలా కోపం వచ్చింది. ఆ కోపం పోస్ట్‌మన్ మీద, తల్లిమీదకూడా వ్యాపించింది.

అతి ముఖ్యమయిన ఉత్తరాలు చాలా ఆలస్యంగా అందించేడం; నాలుగిళ్ళ అవతల పడేయటము పోస్టుమాను కలవాటే — ఇదెందుకో అతి ముఖ్యమయిన దానిలా పట్టుకొచ్చి పడేశాడు — అమ్మమాత్రం, 'అబ్బాయ్, నీకేదో ఉత్తరం వచ్చిందిరా, చెప్పడమే మరిచాను., చూసావా ఎంత మతిమరుపో' అంటూ పదిహేను రోజుల తర్వాత ఉత్తరాన్ని చేతికిచ్చిన రోజులు లేక పోలేదు! మరి ఈ రోజు! ఇంతకీ తన దురదృష్టం.

* * *

ఓ మెరవులాటి ఆలోచన రామం బుర్రలో మెలిసింది. తండ్రి పక్కన భోం చేస్తున్న రామం సంభాషణ ఎలా ప్రారంభించాలో తెలియక తికమక పడ్డాడు. ముద్ద గొంతులోకి దిగటంలేదు —

'అమ్మా, పిన్ని మనింటికొచ్చి ఎన్నేళ్ళయిందో చూసావా' — రామం తల్లి ముఖంలోకి చూచాడు.

'నిజమే మరి, దాని కూతురి పెళ్ళికి కూడా మనం వెళ్ళలేదు. నాకూ చూడాలని ప్రాణం పీకుతోంది'

అమ్మమాటలకి రామం లేచి గంతులెయ్యాలనిపించింది.

'చుట్టరికాలు వస్తూపోతూ వుంటేనే మరి' అన్నాడు రామం.

'దానికయినా నాకయినా ఒకటే గొడవ, ఇల్లు — ఇల్లువదలి పోవాలంటే కుదరదు'

'బావుంది — ఇల్లు ఏమీ అవదులే — మేమంతా వున్నాంగా—నువ్వు హాయిగా పిన్ని దగ్గరకెళ్ళి ఓ నెల్లాళ్ళుండిరా' — గుమ్మంలో నుంచున్న భార్యకేసి రహస్యంగా చూస్తూ అన్నాడు రాము.

'మీ ఆవిడ దోవను ఆవిడ, మీ అమ్మ దోవను అమ్మ వెళ్ళిపోతే నేను ఈ వంటలు వార్పులు చేయలేను బాబూ'

రామం ముఖం ఒక్కసారి పాలిపోయింది. పెద్ద ఆలోచన ఒక్క క్షణంలో ఆర్పేశారు నాన్నగారు.

అమ్మ పిన్నివాళ్ళ ఊరెడితే ఇందిర పుట్టింటి కెళ్ళాల్సిన సమస్య రాదు. గడపలు పెద్ద సమస్యలుగా కళ్ళముందు నిలవవు — ప్చ్! ఏం లాభం!

తానొకటి తలుస్తే నాన్నొకటి తలచారు!

'ఎంతసేపు కలుపుతావురా — తిను' అమ్మ గొంతు విని ఉలిక్కిపడ్డాడు



'దీర్ఘ రోగాలకు'
ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, శుక్ల నష్టము, హస్తప్రయోగము, అసంతృప్తి, ఉబ్బసము (దమ్ము), బోధకాళ్లు, చెవుడు, కడుపునొప్పి, కుష్ఠు, బొల్లి, చర్మ వ్యాధులకు పోస్టలు ద్వారా కూడా వైద్యము చేయబడును.
శ్రీ బాలాజీ వైద్యశాల, డా॥ పి. కుమారస్వామి దేవర, ట. బి. రోడ్, తెనాలి. ఫోన్: 551.
బ్రాంచి: 9—డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17

35 సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుబు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
రాజ్ అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ నయబస్ డిపో ఎదురుగ, రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆం.ప్ర.
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టరు



ప్రపంచ ఖ్యాతిగల, శక్తివంతమయిన 3 బ్యాండ్, ఆల్ వరల్డ్ 'టెలి-వేవ్' న్యూ ఇంగ్లీష్ మోడల్ ట్రాన్సిస్టర్ గ్యారంటీతోపాటు నెలకు రు. 5 లు వంతున చెల్లించి పొందండి. అసలు ధర: రు. 165. ప్రతి పట్టణమునకు, గ్రామమునకు పంపబడగలదు. నేడే వ్రాయండి:
LITZ AGENCIES (WAPM)
P. B. 1267, DELHI—6.



GANESH GANESH
No 478
చెవి సందుడ్లు చెవిరింగులు
గణేష్ అసలుబంగారు కవరింగు నగలు
బెంగాళీ గాజులు
కేటలాగు ఉచితం.
గణేష్ గోల్డు కవరింగ్ వర్క్సు
S.O పోలవరం - కృష్ణా
పేర్సిడపో బ్రాంచిఏసి పోలువద్ద, మచిలీపట్నం.

హే! ఆషాఢస్య...

రామం

'నీ ఇష్టం—వెడితే పిన్ని సంతోషిస్తుందంతే' నెమ్మదిగా లేచాడు రామం.

*

ఆషాఢం దగ్గరకొస్తున్నకొలదీ రామం మనసుకి విశ్రాంతి దూరమవుతోంది. ఊళ్ళోనే అత్తారిల్లయితే, ఏ సినిమా హాల్లోనో, హోటల్‌లోనో, రోడ్డు చివరలోనో కలుసుకోవచ్చు—ఈ పెద్దవాళ్ళకేం ఇలాగే చెబుతారు. ఒకసారి అమ్మమీద, నాన్నమీద, మామగారిమీద, ఊళ్ళో పెద్దవాళ్ళందరిమీద కూడా కోపం వచ్చింది రామానికి!

పెట్లో అగ్గిపుల్ల లయిపోయాయి. వెధవ అగ్గిపుల్లలకోసం ఎవడు వెడతాడు వంటింటిదాకా.

'ఇదిగో'—కేక పెట్టాడు రామం.

పనిలో వున్న ఇందిర చీరకొంగుతో చేతులు తుడుచుకుంటూ వచ్చింది.

'అగ్గిపెట్టె'

'దీనికేనా ఇంత కేకపెట్టారు.' ఇందిర అగ్గిపెట్టె రామం ఒళ్ళో పడేసింది.

'ఆగాగు' అన్నాడు.

'పని అయ్యాక వస్తాను'

'నేను పెద్ద సమస్యతో తల బాదుకుంటూంటే నీకేం పట్టదు—సరే వెళ్ళు'—

ఇందిర సోఫాలో కూలబడింది.

'మా స్నేహితుడు గది ఖాళీచేసి ఇవాళ ఊరెడుతున్నాడు ఆఫీసు పనిమీద—వాడి గది మనం తీసుకుందాం—ఎలావుంది ఆలోచన'—ఇందిర పకపకా నవ్వేసింది రామం మాటలకి.

'స్టుపిడ్—ఏమీ అర్థంకాదు — వెళ్ళు—పని చేసుకో'—రామం కిటికీలోకి చూస్తూ నిలబడ్డాడు.

'నెల్లాళ్ళకోసం గది తీసుకుంటే అందరూ నవ్వరూ—అయినా అత్తగారూ మామగారూ ఒప్పుకోవద్దూ'

'ఎవరో నవ్వితే నాకేమిటి — ఇప్పుడు ఆషాఢం అని వెడతాం—ఆ తర్వాత మీ అమ్మ శ్రావణమాసం నోములని ఉంచేస్తుంది—నేనొక్కణ్ణే ఉండలేను ఇందూ'—

రామం కిటికీలోకి చూస్తూ నిలబడ్డాడు.

ఇందిర మాట్లాడలేదు.

'అమ్మ పిలుస్తోంది'

ఇందిర కదలలేదు.

'నిన్నే, అమ్మ పిలుస్తోంది వెళ్ళు'

గబగబా పమిటతో కన్నీళ్ళద్దుకుని వెళ్ళిపోయింది ఇందిర.

*

రామం గదిలో అడుగుపెట్టాడు. తండ్రి పేపరు చూస్తున్నాడు. తన అభిప్రాయాన్ని బయటపెట్టడానికి నానా ఇబ్బందీ పడుతూ చివరకి తేల్చాడు రామం.

'హాయిగా వెళ్ళి ఉండండి—నెల్లాళ్ళు ఇట్టే తిరిగొస్తాయి' అన్నాడు పేపరులోంచి తల తీయకుండానే తండ్రి. తండ్రికి ఎలా కృతజ్ఞతలు చెప్పుకోవాలో తెలియక ఉక్కిరిబిక్కిరయ్యాడు రామం.

* * *

రామం, ఇందిర చిన్నగదిలో హాయిగా వున్నారు. 'ఏమో బాబూ ఎలా వుంటారో, పురుళ్ళకని, పెళ్ళిళ్ళకని పుట్టింటికెళ్ళి కూచుని' అనుకుంది ఇందిర ఆషాఢాన్ని గెల్చుకున్నామన్న ఆనందంలో.

* * *

'ఇదేమిటండీ ఖర్మ'

ఇందిరమాట క్షణం అర్థంకాలేదు రామానికి.

'ఏమైంది'

'ఏమవాలో అదే అయింది—ఆ ఇంటాయన వచ్చాడు, నాదగ్గర నుంచి గది తీసుకున్న మనిషి నాకు అప్పగించాలి కాని ఇదేమిటని ఒకటే గోల—నాకు తెలియదు మీతో మాట్లాడమన్నాను'—

ఇందిర చిరాగ్గా ముఖం పెట్టింది.

రామం బట్టలు మార్చుకుని కాఫీ తాగుతున్నాడు — యమునిలా ప్రత్యక్షమయ్యాడు ఇంటివాడు—

ఎంతో నచ్చచెప్పాడు, బతిమాలాడు రామం ఇంటివాణ్ణి. 'ఈనెల అయిపోయాక ఒక్కరోజయినా మాకొద్దు ఈ గది' అన్నాడు.

'అదేమీ కుదరదు, ఆషాఢంలో మా అమ్మాయి వస్తుంది. మా అల్లుడికి ఇక్కడే ఉద్యోగమయింది. అత్త అల్లుడు ఒక గడపలోంచి నడవకూడదు. అందుకు ఈ గది ప్రత్యేకంగా కావాలి' అన్నాడు వేరో మాటకి అవకాశం లేకుండా.

ధర్మపత్ని—ధర్మపథం

—బులుసు వెంకటరమణయ్య

భార్య భర్తయొక్క శరీరంలో సగం భాగమవి అంటారు. 'అర్థోహవా ఏష ఆత్మనో యత్పత్నీ' అని శ్రుతి. మగవానికి సంపూర్ణ పురుషత్వం భార్యతో ఉన్నప్పుడే కలుగుతుంది.

భార్య, భర్త గృహానికి రాగానే అతని బాధ్యతను అంతా తానే వహించి, అన్ని విధాలా అతని శ్రేయోభివృద్ధికి పాటుపడు తుంది. పాటుపడడం ఆమె ధర్మం.

ఉత్తమురాలైన భార్యయే ధర్మపత్ని! ఆమె భర్త విషయమై ఎలా ఉండవలసినదీ యీ శ్లోకం తెలుపుతున్నది—

'కార్యేషు దాసీ కరణేషు మంత్రీ
రూపే చ లక్ష్మీః క్షమయా ధరిత్రీ,
స్నేహే చ మాతా శయనే చ వేశ్యా
షడ్ధర్మ యుక్తా ఖలు ధర్మపత్నీ.'

ధర్మపత్ని ఆరు ఉత్తమగుణాలు కలిగి ఉండాలి. పనులు చెయ్యడంలో దాసి వలె ప్రవర్తించాలి. చేయవలసినవాటిని గురించి సలహా లివ్వడంలో మంత్రివలె ఉండాలి. చక్కదనంలో లక్ష్మీదేవిని పోలి ఉండాలి. ఓర్పులో భూమిని తలపునకు తేవాలి. స్నేహం చూపడంలో తల్లివలె తోచాలి. శయన సమయంలో వేశ్యవలె భర్త మనస్సును ఆకర్షించాలి—అని దీని అభిప్రాయం.

భర్తకు సేవ చెయ్యవలసినప్పుడు భార్య, తానూ అతనితో సమానురాలననే భావాన్ని విడిచి, పనికత్తె మాదిరిగా అతనికి కావలసిన పనుల నన్నిటినీ నెరవేరుస్తూ ఉండాలి.

ఆయా సందర్భాల్లో ఏమి చెయ్యాలో తెలియక భర్త అయోమయ స్థితిలో ఉన్నప్పుడు—మహారాజుకి మంత్రి సలహా యిచ్చినట్లు చక్కని సలహానిచ్చి, ఆ సమస్యను పరిష్కరించాలి. దీనికి ఆలోచించే సామర్థ్యం ఎంతో అవసరం.

ఎట్టి శక్తి సామర్థ్యాలు ఉన్నా, మహిళ వికార రూపం కలిగివుంటే భర్తకు సంతృప్తి కలగడం కష్టం! అందువల్ల భార్య గొప్ప సౌందర్యవతి కాకపోయినా, కళ కళ లాడుతున్న ముఖంతో లక్ష్మీదేవి వలె కానవస్తూ ఉండాలి.

ఉత్తమురాలైన యువతికి సహన గుణం వుంటుంది. భూదేవి ఎలా అన్నిటినీ సహిస్తూ వున్నదో అలాగే ఆమె కూడా ఎంతో సహన గుణం అలవరుచుకోవాలి! సంతానవతి అయిన యువతికి శాంతగుణం లేకపోతే పిల్లలను పెంచి పెద్ద చేయడం సాధ్యం కాదు.

ఎవరు ఎన్ని విధాల ప్రేమ చూపినాసరే! తల్లికున్న ప్రేమ మరెవ్వరికీ ఉండదు. తాను ఎన్ని బాధలనైనా పడి బిడ్డల అభివృద్ధికి పాటుపడేది మాతృదేవి మాత్రమే! తల్లి ప్రేమతో చూచే మాదిరిగా ప్రేమ చూపే భార్య ఉత్తమ యిల్లాలు!

మనస్సును ఆకర్షించడంలో వేశ్యవలె ఉండాలి. వేశ్యతోడి సామ్యం వేశ్యా సహజమైన ప్రవర్తననూ, ధనం ఆకర్షించడాన్నీ అనుసరించికాదని గ్రహించాలి. ●

హే! ఆషాఢస్య...

క్షణకాలం దిక్కుతోచలేదు రామానికి.

'సరే చూడు ఇందూ, ఆఫీసుకి సెలవు పెట్టేస్తాను—మీ వాన్నకి రాయి, నాకు వో గది ప్రత్యేకించమని, ఏం'—ఇందిర ముఖం ఒకసారి వెలిగింది. హాయిగా పుట్టింట్లో తను భర్త వో నెల్లాళ్ళు గడపవచ్చు.

రామం ఆఫీసుకెళ్ళిన అర్ధగంటకే వీధి తలుపు చప్పుడయింది. అప్పుడే సెలవు పెట్టి వచ్చేశాడేమో అని ఆలోచిస్తూ తలుపు తీసింది ఇందిర.

గుమ్మంలో మామగారు!!

'చూడమ్మాయ్, మీరిలా విడిగా ఉండటం మీ అత్తగారికి నచ్చలేదు—అయినా ఆవిడ చెల్లెల్ని చూడాలని అనుకుంటోంది—వాడేమో నిన్ను పుట్టింటికి పంపడాయే — అందుకని ఆషాఢంలో మీ అత్తగారు ఇక్కడ లేకుండా వుంటే సరిపోతుంది గదా అని ఆవిడ చెల్లెలింటికి వెడతానంటోంది—అబ్బాయిరాగానే ఇద్దరూ వచ్చేయండి'—

'హమ్మయ్యా' ఇందిర విశ్రాంతిగా ఊపిరి పీల్చుకుంది మామగారు వెళ్ళిపోగానే'

ఇంటివాడితో పేచీ అక్కర్లేదు.

ఆఫీసుకి సెలవక్కర్లేదు

టిక్కట్లకి డబ్బు తగలెయ్యక్కర్లేదు!

గుమ్మంలో అడుగుపెట్టగానే రామానికి చెప్పింది శుభవార్త. రామం పొంగిపోయాడు.

'చూసావా మావాళ్ళు. ఎంత మంచివాళ్లో' అన్నాడు ఒక్కసారిగా.

తల్లి రేపు ప్రయాణం. ఎల్లుండితో ఆషాఢం వచ్చేస్తుంది. అవి ఇవి సద్దుతోంది. పిన్నికి ఇష్టమని చిన్న జాడీలో ఊరగాయ సద్దింది.

నాలుగు గంటలకి ప్రయాణం. సామానంతా సద్దుకోటం అయింది.

కాఫీ ఫలహారాలుచేసి హాలులో కూచుని కబుర్లు చెప్పుకుంటున్నారు. రామం, ఇందిర, తల్లి, తండ్రి.

పోస్ట్‌మాన్ పడేసిన ఉత్తరాన్ని చదువుతున్నాడు తండ్రి.

'మళ్ళీ మామగారేమో చూడండి'

అన్నాడు రామం.

ఉత్తరం చదవటం పూర్తిచేసి తల్లి కేసి చూసాడు ముసలాయన.

రామంకేసి చూసాడు తర్వాత.

'మీ చెల్లాయి మొగుడు వస్తున్నారట రాత్రికి'

తల్లి ముఖంలోకి చూచాడు తండ్రి.

రామం ముఖం ఒకసారి పాలిపోయింది.

ఇందిర కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

'ఏమిటో చెప్పండి సరిగ్గా' అంది ఖంగారుగా తల్లి.

'ఏముంది — మీ మరిది నెల్లాళ్ళు సెలవు పెట్టి వస్తున్నాడు. అక్కను చూడాలని మీ చెల్లాయి చాలా అనుకుంటోందిట. పైగా వాళ్ళ అల్లుడు ఉద్యోగ ప్రయత్నాలకోసం వస్తున్నాడట. ఆషాఢ మాసంకదా అత్త అల్లుడు ఒకే గడపలో నడవకూడదనీ, చాలా రోజులై అక్కని చూడాలనుకుంటోందని — బయల్దేరి వస్తున్నారు—ఈ ఉత్తరం నిన్న ఇయ్యాల్సింది, ఇవాళ ఇచ్చాడు. అదీ — విన్నావా' — ముసలాయన రామం ముఖంలోకి చూచి నవ్వాడు.

రామమూ నవ్వాడు ఏడ్వలేక!

ఇంక ఉపాయాలు ఆలోచించే స్థితి దాటిపోయింది రామం బుర్ర.

తను నిమిత్తమాత్రుడు, తను చేయగలది ఏమీలేదు!

ఇందిర రైల్లో కూర్చుంది.

అనుబంధాల్ని, ఆప్యాయతల్ని దూరానికి దగ్గరికి తీసుకుపోయే రైలుకూసి కదిలింది.

రామం గుండే కదిలింది!

తనూ ఈ రైల్లో ఎక్కిపోతేనేం!

నీళ్ళు నిండిన కళ్ళతో రామంకేసి చూసింది ఇందిర.

రైలుతోపాటు, రామమూ కదిలాడు!

'ఇంక నెల్లాళ్ళు' — ఏడ్వాలనిపించింది రామానికి. నీళ్ళు తిరిగిన కళ్ళు రహస్యంగా తుడుచుకున్నాడు నడుస్తూ'

రాత్రి నిద్రలేకుండానే ఆషాఢ లోని ఉషస్సును చూశాడు రామం!! ●

కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో నోటి దుర్వాసనను ఆపండి... రోజంతా దంతక్షయాన్ని నివారించండి!

కాల్గేట్ 10 మందిలో 7 గురికి వెంటనే నోటి దుర్వాసన నివారించినదని, భోజనము అయిన వెంటనే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొంటే ఎక్కువ దంత క్షయమును, ఎక్కువ మందికి అరికట్టినదని దంతశాస్త్ర చరిత్రలో పూర్వము ఎప్పుడూ ప్రకటింపబడనట్లు శాస్త్ర పరీక్షలు నిరూపించేయి. ఎందుకంటె: కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో ఒకసారి పళ్లు తోముకొంటేనే 85% వరకు నోటి దుర్వాసన మరియు దంతక్షయమును కలిగించే సూక్ష్మ క్రిములు పోతాయి. కాల్గేట్‌కు మాత్రమే యీ ఋజువు ఉన్నది! ఎంత చక్కని పెప్పర్‌మెంట్ రుచి కూడ ఉంది—కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో రోజూ పళ్లు తోముకొనుటకు పిల్లలు యిష్టపడతారు!



తీవ్రమైన, తాజా శ్వాసకు మరియు తెల్లగా మెరిసే పళ్లకు... ఎక్కువమంది జనులు ప్రపంచములో ఏ ఇతర టూత్‌పేస్ట్ కంటె కాల్గేట్‌నే కొంటారు!

DCG 42TL